ప్రజాశక్తి
ఆదివారం 3 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఉద్యాన పంటలకు డిమాండ్

- క్యాన్సర్ కారకాలను పెంచుతున్న కల్తీలు, ఫెర్టిసైడ్స్
- అన్నదాత సుఖీభవ పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



రైతులకు చెక్కును అందిస్తున్న మంత్రి తదితరులు

ప్రజాశక్తి - తాడికొండ

ఉద్యాన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, అయితే కొన్ని కల్తీ కంపెనీలు, ఫెర్టిసైడ్స్ కారణంగా క్యాన్సర్ కారకాలు పెరుగుతున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి - కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. లాం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వరి, ప్రత్తి, వేరుశనగ, మిర్చి, పచ్చిశనగ తదితర పంటలు పండిస్తున్నారన్నారు. వీటి సాగుకు రూ.35-50 వేల వరకు పెట్టుబడి అవుతుండగా రూ.20 వేలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటే పంట ఉత్పత్తి పెరుగుతుందని, అధికారికంగా ధ్రువీకరించిన విత్తనాలనే రైతులు ఉపయోగిస్తే సాగు పెరుగుతుందని చెప్పారు. వ్యవసాయ డ్రోన్ల సహకారంతోనూ ఉత్పత్తిని పెంచొచ్చని, అందుకు రైతులు కృషి చేయాలని సూచించారు. చత్తీస్‌ఘడ్ వంటి ప్రాంతాల్లో 50 శాతం సబ్సిడీపై వస్తున్న సోలార్ పంపులను రైతులు ఎక్కువగా

2లో

హామీ మేరకు దక్కని సాయం : కౌలురైతు సంఘం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కేంద్ర ప్రభుత్వం సంబంధం లేకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని ఎన్నికలప్పుడు హామీనిచ్చిన కూటమి ఇప్పుడు దాన్ని విస్మరించిందని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రామారావు, వై.రాధాకృష్ణ విమర్శించారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఐదేళ్లలో రూ.లక్ష పెట్టుబడి సాయం అందిస్తామంటూ చెప్పి మొదటి ఏడాది ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు సంబంధం లేకుండా రూ.20 వేలు ఇస్తామని హామీని విస్మరించడం వల్ల రైతు కుటుంబానికి ఐదేళ్లలో రూ.56 వేలే సాయంగా అందుతాయని పేర్కొన్నారు. రైతులపట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గతేడాది అన్నదాత సుఖీభవ నిధి కూడా కలిపి రూ.40 వేలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో 72 లక్షల మంది కౌలు రైతులుండగా 47 లక్షల మందినే ఎంపిక చేశారని, విధివిధానాలనూ ఇంకా ప్రకటించలేదని, కౌల్దార్లందరికీ షరతుల్లేకుండా అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ-క్రాప్‌లో వారి పేరే నమోదు చేయాలని కోరారు. దేవాలయ భూములు, ఇతర అన్ని రకాల భూములను సాగుచేస్తున్న రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని కోరారు.

గుంటూరు ధర్నాలో మాట్లాడుతున్న కుసుమకుమారి

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా, వినతులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలను చెల్లించాలని, ఉపాధ్యాయుల్ని బోధనేతర కార్యక్రమాల నుండి విముక్తి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గాంధీపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నాలు చేశారు. గుంటూరులో ధర్నాకు ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.నరసింహారావు అధ్యక్షత వహించగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి విముక్తి కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కావట్లేదన్నారు. ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలలు దాటినా జీతాలు చెల్లించలేదన్నారు. నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు తక్షణమే పొజిషన్ ఐడీలు రూపొందించి, జీతాలు చెల్లించాలని కోరారు. 12వ పిఆర్‌సి కమిషన్ నియమించాలని, ఈలోగా మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

2లో

నరసరావుపేట ధర్నాలో మాట్లాడుతున్న ఎం.మోహన్‌రావు

దొంగచాటుగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు : సిపిఎం

ప్రజా శక్తి - తాడేపల్లి

విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిపిఎం ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్లో శనివారం ప్రచారం చేపట్టారు. దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల మాటున మరో రూ.13 వేల కోట్ల దోపిడీకి కూటమి ప్రభుత్వం తెరలిపిందని విమర్శించారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన మంత్రి నారా లోకేష్ నేడు సమర్థించడం క్షంతవ్యం కాదన్నారు. దొంగచాటుగా స్మార్ట్ మీటర్లను పెడుతున్నారని, వీటి వల్ల పూటకో రేటు చొప్పున వినియోగదార్ల నడ్డి విరుస్తారని హెచ్చరించారు. 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలు తెచ్చిన చంద్రబాబు అధికారం కోల్పోయిన సంగతిని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.మేరి, టి.బక్కిరెడ్డి, కె.రామకృష్ణ, సుందర్‌రావు, నవీన్‌ప్రకాష్, పి.బాబురావు పాల్గొన్నారు.

నేడు అచ్యుతానందన్ సంస్మరణ సభ

ప్రజాశక్తి-విజయవాడ

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్‌బ్యూరో పూర్వ సభ్యులు వి.ఎస్.అచ్యుతానందన్ సంస్మరణ సభ ఆదివారం నిర్వహించనున్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటలకు జరిగే సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారని, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ముఖ్య వక్తగా పాల్గొంటారని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సందేశం ఇస్తారని నిర్వాహకులు తెలిపారు.

విలువల్ని ప్రపంచానికి చాటాలి

విజ్ఞాన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాభ్యాసం సమయంలో నేర్చుకున్న విలువలు, నీతి, సహనం ప్రపంచానికి చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 13వ స్నాతకోత్సవంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి

2లో

స్నాతకోత్సవంలో గవర్నర్, ఇతర అతిథులు

సమస్యలపై స్విగ్గీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

ఎండా, వానను లెక్కచేయకుండా ప్రజలకు ఫుడ్ డెలివరీ చేస్తున్న స్విగ్గీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా గౌరవాధ్యక్షులు బి.ముత్యాలరావు కోరారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో స్విగ్గీ కార్మికుల సమస్యలపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ గత 8, 9 సంవత్సరాలుగా స్విగ్గీ సంస్థలో పనిచేస్తున్న ఫుడ్

2లో

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేస్తున్న స్విగ్గీ కార్మికులు

సాగర్‌కు స్వల్పంగా తగ్గిన ప్రవాహం

18 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుండి వరద ప్రవాహం స్వల్పంగా తగ్గింది. దీంతో సాగర్ 8 గేట్లను మూసివేసి శనివారం సాయంత్రానికి 18 గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు 26 గేట్ల ద్వారా కొనసాగిన నీటివిడుదల 11 గంటలకు వరద ప్రవాహం స్వల్పంగా తగ్గుముఖం పట్టడంతో 6 గేట్లను మూసివేసి 20 గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. సాయంత్రానికి మరో రెండు గేట్లను మూసివేసి 18 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,36,656 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి 2,10,499 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.30 అడుగులవద్ద ఉంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 298.3005 టీఎంసీల నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,070 క్యూసెక్కులను, కుడి కాల్వ ద్వారా 8023 క్యూసెక్కులను, ఎడమ కాల్వ ద్వారా 7937 క్యూసెక్కులను ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులను, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తంగా 1,83,786 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

మేయర్‌ను కలిసిన జైలు అధికారులు

జిల్లా జైలులో మౌలిక వసతులు కల్పిస్తాం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా జైలులో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం మేయర్ చాంబర్‌లో జిల్లా జైలు సూపరింటెండెంట్ ఏ.బి కాంతరాజు మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా జైలులో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ సదరు జైలును 1920లో అప్పటి అవసరాలకు తగ్గట్టుగా నిర్మించారని, ప్రస్తుతం సదరు సబ్ జైలులో అనేక సమస్యలున్నాయని, ముఖ్యంగా డ్రైనేజి సమస్య, త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వర్షాకాలంలో ఈ సమస్య మరీ తీవ్రంగా ఉంటుందన్నారు. దాని వలన జైలు సిబ్బంది అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. కావున సదరు జైలులో ఆధునిక అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ, డ్రైన్ బ్లాకేజిలను తొలగించాలని, అలాగే మెరుగైన త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. ఈ సందర్భంగా స్పందించిన మేయర్ మాట్లాడుతూ, జిల్లా జైలులో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, సదరు పనుల నిర్వహణ కోసం అధికారులను కేటాయించి, పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పెళ్లికి ముందే హెచ్ఐవి పరీక్ష తప్పనిసరి చేయాలి : డాక్టర్ వై.షేక్

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో పెళ్లికి ముందే హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఉత్తర్వులు విడుదల చేయాలని నేషనల్ లివర్ అండ్ గ్యాస్ట్రో హాస్పిటల్ డైరెక్టర్ వై.షేక్ తెలిపారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మన దేశంలో పెళ్లికి ముందే హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలన్నా ఉత్తర్వుల కోసం గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్నానని చెప్పారు. ఫలితంగా మేఘాలయ, గోవా రాష్ట్రాలు తీసుకువచ్చాయని ఇదేవిధంగా దేశం మొత్తం ఈ ఉత్తర్వులు తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం తీసుకొస్తే వేలాది కుటుంబాలు రక్షింపబడతాయన్నారు. ఇది వ్యక్తిగత ఆరోగ్య సమస్య కాదని, సమాజ భద్రతకు సంబంధించిన సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక అడుగు అని తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి తహశీల్దార్ కార్యాలయం రక్తదాన శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. రెవిన్యూ సిబ్బంది రక్తదానం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారులు వార్డు రెవెన్యూ కార్యదర్శులు, గ్రామ సర్వేయర్లు, డీలర్లు గ్రామ రెవెన్యూ సహాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆరై బోసుబాబు, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



కూటమి ప్రభుత్వ పాలనలోనూ తీరని అంగన్వాడీ సమస్యలు

ప్రజాశక్తి - మేడికొండూరు

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా అంగన్వాడీ సమస్యలు ఒక్కటి కూడ పరిష్కారం చేయలేదని అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.రమణ అన్నారు. మేడికొండూరు అంగన్వాడి సెంటర్లో శనివారం నిర్వహించిన సమావేశంలో రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 42 రోజులు సమ్మెచేయగా అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకు నోచలేదన్నారు. ఇప్పుడు యాప్ లతో పని భారం ఎక్కువై పిల్లలకు తగిన న్యాయం చేయలేకపోతున్నారు చెప్పారు. నిత్యావసర వస్తువులు, విద్యుత్ చార్జీలు, విపరీతంగా పెరుగుతున్నాయని, ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు గాని, అంగన్వాడీలకు డిఎ, టిఎలు గాని అమలు కావడం లేదని అన్నారు. స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమంలో అంగన్వాడీలూ భాగస్వామ్యం కావాలన్నారు. సమావేశంలో బి.రామకృష్ణ, ధనలక్ష్మి, పార్వతి, శ్రావణి పాల్గొన్నారు.

సాంకేతికతను జర్నలిస్టులూ అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి తెనాలి

జర్నలిస్టులతో పాటు రాజకీయ నాయకులకు కూడా పునశ్చరణ తరగతులు అనివార్యమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె) నియోజకవర్గ శాఖ సహకారంతో గుంటూరు జిల్లాలోని గ్రామీణ విలేకర్లకు రెండురోజులు తలపెట్టిన పున్ణ చరణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమాన్ని ఎమ్మెల్సీతో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకుసాగాలని, ప్రజా ప్రయోజనమే పరమావధిగా పనిచేయాలని చెప్పారు. ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులు బి.తులసీదాస్ 'మీడియాలో నూతన ధోరణులు' అంశంపై ప్రసంగిం చారు. జాతీయోద్యమంలో జాతీయ భాషా పత్రికల పాత్ర అద్వితీయంగా పోషించిందన్నారు. 20వ దశాబ్ధంలో పత్రికల లక్ష్యాలు మారాయని, అధిక భాగం పార్టీలను, వ్యక్తులను కాపాడే దృక్పథంతో పనిచేస్తున్నాయని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ ఎస్.గురునాథ్ 'సోషల్ మీడియా యుగంలో మీడియా పాత్ర', ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం జర్నలిజం విభాగం రిటైర్డ్ హెచ్ఓడి డాక్టర్ జి.అనిత 'జర్నలిజంలో నైతిక నిష్ట' అంశాలపై ప్రసంగించారు.

మహిళలకు ముగిసిన టైలరింగ్ శిక్షణ

ప్రజాశక్తిగుంటూరు

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి సామాజిక విజ్ఞాన కళాశాలతో కలిసి మానవత సంస్థ మహిళలకు ఐదు రోజుల టైలరింగ్ ఉచిత శిక్షణ శనివారం ముగిసింది.ముగింపు కార్యక్రమంలోవర్సిటీ అసిస్టెంట్ డీన్ డాక్టర్ ఎం. వి చైతన్య కుమారి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగటానికి, స్వయం ఉపాధికి నేటి రోజులలో టైలరింగ్ ఎక్కువగా ఉపయోగపడుతుందని చెబుతూ శిక్షణ తీసుకున్న మహిళలందరినీ అభినందించారు.టైలరింగ్ లో ఎన్నో మెలుకులు ఉంటాయని నేర్చుకున్న వాటితో తఅప్తి పడకుండా వాటిని మరింత మెరుగుపరుచుకోవాలని సలహా ఇచ్చారు. ఈ సందర్బంగా మానవత సంస్థను అభినందించారు.ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణిమ శిక్షణ ప్రక్రియను వివరించారు. మానవతా కార్యదర్శి కే.సతీష్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పురోగతి కుటుంబానికి, దేశానికి చాలా అవసరమని నేర్చుకున్న శిక్షణను వెంటనే ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందాలని కోరారు.అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో మానవత డైరెక్టర్ ఎన్. సాంబశివరావు, ట్రెజరర్ సాయిరాం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కే.ఆనంద్, చంద్రమోహన్ రెడ్డి, ఎన్రోల్మెంట్ కమిటీ చైర్మన్ చావా శివాజీ, మానవత మేనేజర్ రాధాకఅష్ణ, సిహెచ్ వాసు, గుంటూరు రవి, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు

విలువల్ని ప్రపంచానికి చాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు. విజయం అంటే అది ఒక ప్రయాణం అని, మన ప్రయత్నాలలో, మన కృషిలో ఉందన్నారు. సొంత లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకునే వారే విజేతలుగా నిలుస్తారని అన్నారు. ప్రతి ఒక్కరి ప్రయాణం ప్రత్యేకమైందని, ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోవద్దని చెప్పారు. అనేక అపజయాల తర్వాత కూడా ప్రయత్నిస్తూ ఉంటే విజయం సొంతం అవుతుందని అమెరికా పూర్వ అధ్యక్షులు అబ్రహం లింకన్ జీవితాన్ని పరిశీలిస్తే అర్థం అవుతుందన్నారు. ప్రయాణం మొదలెట్టడమే మొదటి విజయమని, ప్రతిజ్ఞ, పట్టుదల, కృషి ఉంటే ప్రతి ఒక్కరూ విజేతలవ్వగలరని తెలియజేశారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరిలో శాంతి సామరస్యం పెంపొందించాలన్నారు. ప్రపంచం వైపు చూస్తే సయోధ్యకంటే సంఘర్షణ, సామరస్యత కంటే విభేదాలు, శాంతికన్నా కలహాలు కనిపిస్తున్నాయన్నారు. దేశాధినేతల మధ్య సహకారం తగ్గిపోవడం, పరస్పర నిందారోపణలు, ప్రాంతీయ స్థాయిలోనూ అసహనాలను పెంచుతున్నాయన్నారు. మీ ఇంట్లో, పరిసరాల్లో, కార్యాలయంలో సామరస్యాన్ని, శాంతిని పెంపొందించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విజ్ఞాన్స్ వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆవిష్కరణలే భారతదేశ అభివృద్ధి వ్యూహం కావాలన్నారు. మేకిన్ ఇండియా మాత్రమే కాదని, ఇన్వెంట్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా, లీడ్ ఫ్రమ్ ఇండియా కూడా కావాలని పిలుపునిచ్చారు. దేశంలోని యువతకు ఆలోచన ఉంది, పరిశోధన ఉంది, పట్టుదల కూడా ఉందని, అయితే ఇప్పుడు రిస్క్ తీసుకునే ధైర్యాన్ని ప్రోత్సహించే వాతావరణం, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లను ప్రోత్సహించే సంస్కృతి, ఆలోచనలను ఉత్పత్తులుగా మార్చే వ్యవస్థ వంటివి మనకు అవసరమని చెప్పారు. అనంతరం హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారిలకు గౌరవ డాక్టరేట్‌లు అందజేశారు. 2122 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. స్నాకత్సోవం సందర్భంగా విద్యార్థుల కేరింతలతో వర్సిటీ ప్రాంగణం హోరెత్తింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ ని.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని శాఖల్లో కారుణ్య నియామకాలు చేస్తున్నా ఉపాధ్యాయలకు కారుణ్య నియామకాలు చేయట్లేదన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల జిపిఎఫ్ సమస్యను పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డిఎలను ప్రకటించాలని, మెమో 57 అమలు చేయాలని , రిటైర్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, కమ్యూటేషన్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వెంటనే చెల్లించాలని, అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాలని, హైస్కూల్ ప్లస్‌లలో వెంటనే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని కోరారు. ధర్నా అనంతరం గుంటూరులో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలికి, నరసరావుపేట కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించారు. గుంటూరులో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి, ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ కె.వీరాంజనేయులు, కో-చైర్మన్ బి.సత్యం, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ యు.రాజశేఖర్‌రావు, డి.కె. సుబ్బారెడ్డి, ఎమ్‌డి.ఖలీద్, కార్యవర్గ సభ్యులు తిరుమలేష్, పెదబాబు, కె.బసవలింగరావు, జి.వేళాంగిణి రాజు, నరసరావుపేటలో ఫ్యాప్టో పల్నాడు జిల్లా చైర్మన్ రామిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్‌రావు, ఎపిటిఎఫ్ నాయకులు సంపత్‌బాబు, నాయకులు ఉస్మాన్, గోవిందరాజులు, జోసెఫ్, సుధీర్, శ్రీనివాస్‌రెడ్డి, కె.కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

వాడుతున్నారని, ఇక్కడా ఆ ప్రయత్నం జరగాలని ఆకాంక్షించారు. ఎఫ్‌పిఒల ద్వారా కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణం చేపడితే రైతులకు ఉపయోగమన్నారు. కౌల్దార్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 30,354 మంది రైతులకు పెట్టుబడి సాంగా రూ.20 కోట్ల 14 లక్షల 74 వేల చెక్కును అందించారు. జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఉద్యాన శాఖాధికారి రవీంద్ర, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ యుగంధర్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్. మీరా, అడిషనల్ జనరల్ మేనేజర్ అజిత్‌వర్మ, వీసీలు డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి, డాక్టర్ జె.వి.రమణ, శాస్త్రవేతలు పాల్గొన్నారు.

సమస్యలపై స్విగ్గీ కార్మికుల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

డెలివరీ కార్మికులకు ఎలాంటి, సమాచారమూ లేకుండా, అర్ధాంతరంగా పాత పే-ఔట్ విధానాన్ని మార్చి కొత్త పద్ధతిలో తక్కువ పే-ఔట్, ఇన్సెంటివ్‌లు రద్దు చేయటం సరికాదన్నారు. పాత పే-ఔట్ విధానానికి కొత్త విధానానికి సగానికి సగం వేతనం కోత విధిస్తున్నారని తెలిపారు. కార్మికులందరికీ పాత పే-ఔట్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో, ఇతర అత్యవసర సమయాల్లో కూడా ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులు రెండ్రోజులు డ్యూటీ ఆఫ్ అయితే వారి ఐడిలు బ్లాక్ చేస్తున్నారని అన్నారు. డ్యూటీ ఆఫ్ అయితే వేతనం చెల్లించని స్విగ్గీ సంస్థ వారి ఐ.డి లు బ్లాక్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. సంస్థ యాజమాన్య ప్రతినిధులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని, అందువలన మూడ్రోజుల నుండి స్విగ్గీ కార్మికుల సమ్మె చేస్తున్నారని, వెంటనే సమస్యలు పరిష్కారానికి యూనియన్ నాయకత్వంతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, షేక్ జబీర్, బి.హిమశ్యామ్‌సింగ్, వి.సందీప్, కె.మోక్షకుమార్, ఎ.రంగనాథ్, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా నగరాజకుమారి, రాధిక

ప్రజాశక్తి - పొన్నూరు: ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులుగా నగరాజకుమారి ఎం.రాధిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక క్లబ్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వీరిని ఎన్నుకున్నారు. ఇన్స్టిలేషన్ ఆఫీసర్ కె.పద్మజ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేశారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి మహిళ మృతి

ప్రజాశక్తి - మాచర్ల

లక్ష్మమ్మ (ఫైల్)

నాగార్జునసాగర్ కుడి కాలవలో పడి మహిళ మృతి చెందిన సంఘటన మాచర్ల మండలంలో శుక్రవారం జరిగింది. పోలీసులు కథనం మేరకు రెంటచింతల మండలం తుమ కోట గ్రామానికి చెందిన పతకమూరి లక్ష్మమ్మ (55) మాచర్ల మండలం కంభంపాడు బ్రిడ్జి వద్ద నాగార్జునసాగర్ కుడి కాల్వలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందింది. కుడికాలువ గట్టునే ఉన్న దేవాలయానికి శ్రావణ శుక్రవారం రోజు పూజ చేసుకునేందుకు వచ్చిన లక్ష్మమ్మ కాల్వ ఒడ్డుకు వెళ్లి కాలు జారి కాలవ లో పడి గల్లంతైంది. లక్ష్మమ్మ మృతదేహం శనివారం ఉదయం బుగ్గవాగు రిజర్వాయర్ సమీపంలో లభ్య మైంది. మృతదేహానికి మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మధ్యాహ్నం బంధువులకు అప్పగించారు. లక్ష్మమ్మకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రూరల్ ఎస్సై సంధ్యారాణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయంలో చోరీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని 14వ నెంబరు సచివాలయంలో చోరీ జరిగినట్లు సచివాల యం నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యకులు 14వ నంబరు సచివాలయంలో అద్దాలు పగల గొట్టి లోపల ఉన్న రెండు ప్రింటర్లను, పక్కనే పంప్ హౌస్‌లో వాచ్‌మెన్ వద్ద మొబైల్ ఫోన్ దొంగిలించినట్లు వారు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చోరీకి గురైన సచివాలయం

ఓపెన్ స్కూల్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - వినుకొండ

ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే వీలు కల్పిస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు తెలిపారు. 15 సంవత్సరాలు నిండిన వారు 10వ తర గతి, 10పాసైన వారు ఇంటర్మీడియట్ చదువుకోవచ్చున్నారు. ఆసక్తి ఉన్న వారు వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రంలో ఈనెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. వివరాలకు ప్రభుత్వ జూ॥కళాశాలను లేదా 94900 06556ను సంప్రదించాలని తెలిపారు.

రూ. లక్ష నగదు అపహరణ

ప్రజాశక్తి - రెంటచింతల

ఏటీఎం కార్డు దొంగిలించి విడతల వారీగా రూ.లక్షనగదును వివిధ బ్యాంకుల ఎటిఎంల నుంచి డ్రా చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ సిహెచ్.నాగార్జున తెలిపిన వివరాల మేరకు మండలంలోని తుమ్మురు కోట గ్రామానికి చెందిన జానీ భాష సత్ర శాల టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో ఉద్యోగం చేస్తున్నారు. తన ఏటీఎంకార్డు అపహరణకు గురైనట్లు గుర్తించలేదు. శుక్ర,. శనివారాల్లో యూనియన్ బ్యాంక్‌కు వెళ్లి పరిశీలించగా రూ.20 వేలకు తగ్గకుండా ఐదుసార్లు డ్రా చేసినట్లు బ్యాంక్ అధికారులు పేర్కొ న్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

రేషన్ షాపులో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలోని 11 వ నెంబర్ రేషన్ షాప్‌పై విజిలెన్స్ అధికారులు శనివారం దాడులు చేశారు.రికార్డులు పరిశీలించి బియ్యం నిల్వలలో వ్యత్యాసం ఉండటంతో డీలర్ పై 6ఎ కేసు నమోదు చేశారు.

IN THE COURT OF HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION), TENALI
Cr. I. P No: 26/2025

Between:
Dasari Chandra Sekhar .... Petitioner
And
Devireddy Phaneendra, Vadapalli Dileep
Official Receiver, Guntur .... Respondents

గౌరవనీయులైన అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి ఆదేశాల మేరకు, నా క్లయింట్ శ్రీ దాసరి చంద్రశేఖర్ పైన పేర్కొన్న ప్రతివాదులపై రుణదాత దివాలా పిటిషన్ దాఖలు చేశారని తెలియజేయడమైనది. ఈ పిటిషన్‌పై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని గౌరవనీయులైన అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), తెనాలి వారికి తెలియజేయగలరు. తదుపరి విచారణ తేదీ 05/08/2025.

(గౌరవనీయులైన అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి ఆదేశాల మేరకు)

Nannapaneni Ravi Krishna
Advocate for Petitioner
Mobile: 7013426001.

CHANGE OF NAME

I, **VIJAYA LAKSHMI**, spouse of PALLAPROLU VENUGOPALA RAO, resident of 3-28-41/6A, 4th lane, Brundavan Ganrdens, Guntur - 522006, have changed my Name from VIJAYA LAKSHMI to **PALLAPROLU VIJAYA LAKSHMI** vide Affidavit dated 31-07-2025 at GUNTUR

CHANGE OF NAME

I, **P ALLAPROLU VENU GOPAL RAO**, son of VENKATESWARLU, resident of 3-28-41/6A, 4th lane, Brundavan Ganrdens, Guntur - 522006, have changed my Name from P ALLAPROLU VENU GOPAL RAO to **PALLAPROLU VENUGOPALA RAO** vide Affidavit dated 31-07-2025 at GUNTUR

GENERAL NOTICE
IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) : TENALI
I.P. NO. 32/2025

Between:
Vyuru Pamulu .... Petitioner
AND
1) Uppala Venkateswara Rao, s/o Nagendram, China Pulivarru (V)
2) Gurram Babu Rao S/o Krishna Murthy, China pulivarru (V)
3) Nagula Sumati, W/o Prasad Gowdapalem (V)
4) Gurram Sambasiva Rao, S/o Durga Rao, Gowdapalem (v)
5) Borra Sitarambabu S/o Sambaiah, Gowdapalem Village. .... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 28-8-2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 28-8-2025

పరిశా శ్రీనివాసరావు,
పిటీషనర్ తరఫు అడ్వకేట్, రేపల్లె
సెల్ : 9676531737

నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 170/2022 ఓ.యస్.నెం. 241/2018

బిట్వీన్ :
పేరం హరిబాబు ... పిటీషనర్
Propsed 4th Defendant
అండ్
తోకా లక్ష్మమ్మ వగైరా ... రెస్పాండెంట్స్

టు,
12వ రెస్పాండెంట్ :
చిమట మంగమ్మ, W/o. ఆంజనేయులు, దొండపాడు గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా.

ఇందుమూలంగా 12వ రెస్పాండెంటుకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషనులోని పిటీషనరు తనను దావాలో 4వ ప్రతివాదిగా చేర్పించమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున మీ అప్పీరెన్స్ నిమిత్తం ది. 14-8-2025న పై కోర్టు వారి యెదుట వాయిదా వుండివున్నది. గాన వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానం చేయబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది :14-8-2025

చావా బాబురావు
సత్తెనపల్లి. పిటీషనరు తరఫు న్యాయవాది,
తేది: 2-8-2025 సత్తెనపల్లి.

శ్రీ కోర్టువారి వారి ఉత్తర్వుల ప్రకారం
మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నరసరావుపేట
ఐ. పి. నెం. 11/2025

బిట్వీన్:
అడపా బాల మురళీ ఫణి భూషణ్ ... పిటిషనర్
మరియు
1.పబ్బతి రవి శంకర్
2.వేలమూరి శ్రీధర్ రెడ్డి
3.అఫిషియల్ రిసీవర్ .... రెస్పాండెంట్స్

సదరు పై నెంబర్ లో పిటిషనర్ ఇందలి రెస్పాన్డెంట్స్ పైన క్రెడిటర్ ఐ. పి. దాఖలు చేసినారు. సదరు క్రెడిటర్ ఐ. పి. లో చూపబడిన 1వ, 2వ రెస్పాన్డెంట్లుగాక ఇంకా ఎవరి కైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట ది.26-08-2025న హాజరై ఉదయం 10-30 గం॥లకు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు తీర్పు చెప్పబడును.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 26-08-2025

గుండా రాజేష్ కుమార్,
న్యాయవాది, నరసరావుపేట
సెల్-9294457244.

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" ప్రొక్యూర్మెంటు టెండరు ప్రకటన

ఇ.టి. నెం 31 /2025-26 **తేది. -08-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి. నెం.31 /2025-26

మొత్తం పనుల సంఖ్య	- 10
అంచనాలు మొత్తం	- 3,22,61,000/-
పని వివరములు	- రోడ్లు, కాలువలు, పైపులైన్లు మరియు ఇతర పనులు
టెండరు బిడ్లు కనపడు తేది	- 02-08-2025 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్లను వేయుటకు ఆఖరు తేది	- 18-08-2025 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్లను తెరచు తేది	- 18-08-2025 సా॥ 3.30 గం॥లకు

సం॥ సూపరింటెండింగ్ ఇంజినీర్,
నగరపాలక సంస్థ గుంటూరు

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో డెటార్
I.P 16/2025

బిట్వీన్ :
సాగల సాంబశివరావు .... పిటిషనర్
V/S
షేక్ మహమ్మద్ షరీఫ్ వగైరాలు .... రెస్పాండెంట్లు
1) షేక్ మహమ్మద్ షరీఫ్,
2) జాకఫ్ జితేంద్ర,
3) శ్రీదేవి జ్యుయలర్స్ వర్క్స్, Rep by its prop పి.రవి కుమార్,
4) ఆవుల రోశిరెడ్డి,
5) పిడతల రాజమోహన్,
6) SNR జ్యుయలర్స్, Rep by its prop. సుకుమార్ & శ్రీను,
7) రాంబాబు,
8) బాజి జ్యుయలర్స్, Rep by its prop బాజి

పై నెంబరు పిటిషన్ లోని 1 To 8 రెస్పాండెంట్ల మీద ఐపి పిటిషన్ దాఖలు చేయగా సదరు రెస్పాండెంట్లు తప్ప ఇంకనూ ఎవరైనా ఉన్న యెడల మీరు పైకోర్టు వారి ఎదుట ది.18-08-2025 న ఉదయం 10:30 లకు స్వయంగా కానీ అడ్వకేట్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
వాయిదా ది.18-08-2025

పి.హరినాథ్ బాబు,
బి సలీం,
పిటిషనర్ తరపు న్యాయవాదులు,
అరండల్‌పేట, నరసరావుపేట.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS :: GUNTUR
Dispute No.26/ 2024

Between :
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Market Centre, Guntur. ...... Disputant
And
Mr.P.Rajarao and Others .... Opponents

To
OPP. NO.3: MR.KOLUSU SRINIVASA RAO, S/O.K.KOTESWARA RAO, RES: Flat.No.D-1, BONTHU RAMI RESIDENCY, 0'LANE, KORITEPADU, GUNTUR - 522 007.

Please take notice that t}he above dispute is filed against Opponent 3 for Recovery of Rs.8,48,834/- (Rupees Eight Lakhs Forty Eight Thousand Eight Hundered and Thirty Four Only) and the same is posted to Dt.26-08-2025 for the appearance of you before the Deputy Registrar of Chits O/o District Registrar, Guntur at 10:30 a.m. If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

Foreman/ Branch Senior Manager,
Margadarsi Chit Fund Pvt, Lid..
Market Centre, Guntur.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No:211/2023

దారం శివయ్య ......వాది
V/s
దారం చిన్న బ్రహ్మయ్య మరికొందరు.... ప్రతివాదలు

To
1. దారం చిన్న బ్రహ్మయ్య **D-1**
S/o లేటు గోపాల స్వామి వయస్సు 52 సంవత్సరాలు
R/o D. No:1-209, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

పై నంబరు దావా తాలుకా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీరు తేది 04-08-2025న ఉదయం 10.30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్, అద్దంకి

కోర్టు వారి నోటీసులు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి
I. A. No. 2340/2024
IN
O.S.No 51/2016

పాలం జయసింహా రెడ్డి .... పిటీషనరు /వాది
మరియు
బిరుదుల సువార్త (డైడ్) మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To
11వ రెస్పాండెంట్:
పత్తిపాటి మహాలక్ష్మమ్మ, భర్త బాబు,
నివాసం-బొప్పూడి గ్రామము,
చిలకలూరిపేట మండలము, పల్నాడు జిల్లా.

రెస్పాండెంట్ /ప్రతివాదులు అయిన మీపై పిటీషనరు/వాది, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జివారి కోర్టులో O.S.No 51/2016 దావాలో I.A.No: 2340/2024, పిటీషనులో 1వ రెస్పాండెంట్/ప్రతివాది మరణించి నందున వారివారసులుగ మిమ్మల్ని 11వ రెస్పాండెంట్‌గా చేర్చికోర్టు వారి ఆదేశముల ప్రకారము మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోన కుండా కాలయాపన చేయుచున్నదున. కోర్టు వారు మీకు ఈపేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారిచేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేది:20-08-2025న ఉదయం గం 10:30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియ జేసుకొన వలయును. లేనియడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయదమైనది.

వాయిదా తేది: 20-08-2025
అద్దంకి
తేది: 03-08-2025 **ఇట్లు**

నాదెండ్ల దశరధరామయ్య
పిటీషనరు తరుపు అడ్వకేట్
సెల్ నెం : 9701488099

కోర్టువారి నోటీసులు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,అద్దంకి
I.A.No:2341/2024
IN
I.A.No:266/2016
IN
O.S.No: 51/2016

పాలం జయసింహారెడ్డి ....పిటీషనరు /వాది
మరియు
బిరుదుల సువార్త (డైడ్) మరియు ఇతరులు
..... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To
11వ రెస్పాండెంట్:
పత్తిపాటి మహాలక్ష్మమ్మ, భర్త బాబు,
నివాసం-బొప్పూడి గ్రామము,
చిలకలూరిపేట మండలము, పల్నాడు జిల్లా.

రెస్పాండెంట్ /ప్రతివాదులు అయిన మీపై పిటీషనరు/వాది, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No. 51/2016 దావాలో I.A.No:2341/2024 లో. I. A. No:266/2016,పిటీషనులో 1వ రెస్పాండెంట్/ప్రతివాది మరణించినందునవారివారసులుగ మిమ్మల్ని 11వ రెస్పాండెంట్‌గా చేర్చి కోర్టు వారి ఆదేశముల ప్రకారము మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయు చున్నదున, కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీచేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావునతేది:20-08-2025న ఉదయం గం 10:30 ని.లకు మీరు స్వయం గా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తేలియ జేసుకొనవలయును. లేని యడల సదరు దావాను మీపరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయదమైనది.

వాయిదా తేది: 20-08-2025
అద్దంకి
తేది: 03-08-2025 **ఇట్లు**

నాదెండ్ల దశరధరామయ్య
పిటీషనరు తరుపు అడ్వకేట్
సెల్ నెం : 9701488099

పొగాకును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నలబర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. పొగాకును పరిశీలించారు. రైతులకు ఇబ్బంది పెట్టకుండా పొగాకు కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. నాణ్యమైన పొగాకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

రేషన్ షాపును పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే చర్యలు : జెసి

ప్రజాశక్తి - నకరికల్లు

అక్రమంగా రేషన్ షాపులలోని బియ్యం పక్కదారి పట్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పల్నాడు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే తెలిపారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోని 13వ నెంబర్ రేషన్‌షాపును, నకరికల్లులోని 1వ షాపును శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు రేషన్ బియ్యం ఇంటి వద్దకు తీసుకువెళ్లి అందజేయాలని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంచాలని డీలర్లను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, డిప్యూటీ తహశీల్దార్ కొండారెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

విచారణకు హాజరైన దేవినేని అవినాష్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి రెంటపాళ్ళ పర్యటనలో పోలీస్ నిబంధనలను ఉల్లంఘించారని వైసిపి కృష్ణాజిల్లా సమన్వయ కర్త దేవినేని అవినాష్‌పై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసిన నేపథ్యంలో శనివారం విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మాస్ ఇమేజ్ ఉన్న వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్‌కళ్యాణ్ చాలాసార్లు పర్య టించారనీ, ఏ రోజు మా ప్రభుత్వం అడ్డుకోలేరని చెప్పారు. ఎవరినీ పరామర్శించకూడదని రెడ్‌బుక్ రాజ్యాంగంలో ఏమైనా సపరేటుగా రాశారా అని ప్రశ్నించారు. ఏ జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన చేసినా ఆంక్షలు పెట్టి అడ్డుకుం టున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంవత్సరకాలం పరిపాలన చూసి ప్రజలు మాజీ ముఖ్యమంత్రి జగన్ కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

రైతులకు అన్నదాత సుఖీభవ పంపిణీ

రైతులకు చెక్కును అందిస్తున్న మంత్రి రవికుమార్ తదితరులు

ప్రజాశక్తి - వినుకొండ

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతోందని, సూపర్‌సిక్స్‌లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు మరో నిదర్శనమని రాష్ట్ర విద్యుత్ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి సంబంధించి రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి సుపర్‌సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ 46.85 లక్షల మందికి ఒకేసారి అన్నదాత సుఖీభవ అందించడం చరిత్రగా పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అన్న మాట ప్రకారం రాష్ట్రం వాటా రూ.14వేలు, కేంద్రం ఇచ్చే రూ.6వేలు కలిపి రూ.20వేలుఇస్తున్నారని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అందని రైతుల ఈ-కేవైసీ, కౌలు రైతుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశానికి వెన్నుముక అయిన వ్యవసాయ రంగం, రైతులు బాగుంటేనే అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో నియోజకవర్గానికి సంబంధించిన రూ 14.30 కోట్ల అన్నదాత సఖీభవ, పిఎం కిసాన్ సమ్మాన్ నిధులకు సంబంధించిన మెగా చెక్కును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద చిన్న, సన్నకారు కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఈ పథకం కింద 20,425 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఏపీ సిఎన్ఎఫ్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి, నరసరావుపేట, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్లు పూనాటి శ్రీనివాసరావు, మొండితోక రామారావు, నాయకులు కొల్లి వెంకటేశ్వర్లు, గంగుల పెద్దిరెడ్డి, పల్లెల నాగిరెడ్డి, లాంకోటేశ్వరరావు, బండారుపల్లి విశ్వేశ్వరరావు, వాసిరెడ్డి రవి, షరీఫ్ బండ్లమూడి చంద్రశేఖర్, రొంపిచర్ల తహశీల్దార్ బండి నిర్మల, నరసరావుపేట, రొంపిచర్ల మండల వ్యవసాయ అధికారులు ఐ.శాంతి, పి. శివ లలిత, నాగానంద్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అనంతరం మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో 36వేల 672 మంది రైతులకు రూ.25 కోట్ల 67లక్షలు రైతులు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చిత్ర పటాలకు నవధాన్యాలతో ధాన్యాభిశేకం చేశారు. రైతులకు ఉచితగా విత్తనాలు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మార్కెట్‌యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు వైస్ చైర్మన్ శిరిగిరి ఆదిలక్ష్మి శ్రీనివాసరావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, టిడిపి నాయకులు వై.రామస్వామి, డి.నాగేశ్వరరావు, ఎం.రామచంద్రరావు, నకరికల్లు డిసి చైర్మన్ మోహన్‌బాబు, వై.వెంకటేశ్వరరావు, గుడిపూడి సొసైటి చైర్మన్ జి.అప్పారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

నేడు నియోజకవర్గంలోని 21,614 మంది రైతులకు అన్నదాతాసుఖీభవ కిందరూ.15.13కోట్లు అందించామని, కౌలురైతులు సహా ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం తప్పక అందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా రూ.14వేలు ఇస్తుందని, కేంద్రసాయం రూ.6వేలు కలిపి మొత్తం రూ.20వేలు మూడువిడతల్లో అందిస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండల కేంద్రంలో నేడు ప్రభుత్వం సగర్వంగా ప్రారంభించిన అన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు చెక్కులు అందించిన అనంతరం ప్రత్తిపాటి వారితో కలిసి కాడెడ్లు, అరకలతో చేపట్టిన ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజిమధన్, సొసైటీ చైర్మన్లు మద్దినేని సుబ్బారావు, పోపురి రాఘవయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లికోటి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, వీరారెడ్డి, అంబటి సొంబాబు, పోపురి వెంకయ్య, పోపురి రామయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుర్గి

సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 38, వేల 885 మంది రైతులకు రూ. 27 కోట్ల 18 లక్షల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేసినట్లు మాచర్ల శాసనసభ్యులు జోల కంటి బ్రహ్మానందరెడ్డి శనివారం తెలిపారు. దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పెద్ద పేట వేశారన్నారు. పల్నాడు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు 1200 కోట్ల రూపాయలతో జల్జీవన్ మిషన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత సాయి శంకర్ కూటమి నాయకులు కార్యకర్తలు మండల అధికారులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మాదలలో సంతకాల సేకరణలో సిపిఎం నాయకులు

చిలకలూరిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐక్యవేదిక నాయకులు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలనీ సిపిఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. మండలంలోని మాదల గ్రామంలో శనివారం స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ప్రజలు ఉద్యమంగా పోరాడి వ్యతిరేకించాలన్నారు.పేద ప్రజలపై భారాలు మోపేందుకు స్మార్ట్ మీటర్లను తెచ్చి ప్రభుత్వాలు అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన తెలుగుదేశంపార్టీ ఇప్పుడు వాటిపై మొగ్గు చూపుతోందన్నారు. ఆగస్టు 5వతేదీన మండల కేంద్రా ల్లో జరిగే ధర్నాను ప్రజలందరూ కలిసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు గుంటుపల్లి బాలకృష్ణ, గారా జాలయ్య, చింతపల్లి నాగమల్లే శ్వరరావు, పఠాన్ సైదాఖాన్, తోట బ్రహ్మయ్య, తోట వెంకటేశ్వర్లు, మార్పుల వెంకటరెడ్డి, కందిమళ్ళ సాంబశివ రావు, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యుత్ వినియోగదారులు ఆదాని స్మార్టు మీటర్లను బిగిం చవద్దని వద్దని భవిష్యత్తులో వీటి వల్ల పేదలు, నిరుపేదలు విద్యుత్‌ను ఉపయోగించలేని పరిస్థితులు రానున్నాయని నియోజకవర్గ ఇంచార్జి ఎం.రాధాకృష్ణ శనివారం అన్నారు. పట్టణ విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్ నుంచి చౌత్ర సెంటర్‌ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ వినియోగ దారుల ఐఖ్య వేదిక కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు, సాతులూరి లూథర్ మాట్లాడుతూ ఆదివారం పం దరిపురం 2వలైను ప్రజా సంఘాల కార్యాలయంలో విద్యుత్ స్మార్టు మీటర్ల వల్ల భవిష్యత్‌లో కలిగే నష్టాలు, కష్టాలపై చర్చిం చేందుకు సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగ దారులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ ప్రజాశక్తి నగర్ లో శనివారం సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. సిపిఎం నాయకులు సంపతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే సర్‌చార్జీలు, కస్టమర్ చార్జీలు, ట్రుఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై భారాలు వేస్తుంటే మూలిగే నక్కపై తాటికాయ పడినట్టుగా ఉందన్నారు. ఈనెల 5వ తేదీన సచివాలయ వద్ద జరిగే ధర్నాలో ప్రజల పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు, కాలనీవాసులు భువనేశ్వరి, లక్ష్మి, వాణి, పున్నమ్మ, నాగమల్లేశ్వరి ,ప్రమీల, జగదీష్,మహేష్, శ్రావణి, సతీషు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలను మోపే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, మీటర్లను బిగించడానికి వచ్చిన వారిని అడ్డుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దాచేపల్లి మండలం పెదగార్లపాడు గ్రామంలో అదాని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ, ప్రచారం, కరపత్రాలు పంపిణీ చేశారు. లక్ష్మీశ్వర మాట్లాడుతూ అదాని స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలపై భారం పడుతుందని విద్యుత్ రంగం ప్రయివేటికరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారన్నారు. విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం జరిగిన పోరాటం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు తెలుసని స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా అదేస్ఫూర్తితో వామ పక్షాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయని ప్రకటించారు. ఆగస్టు 5న ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాల వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పంచికల కృష్ణ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, కిలారి సాంబశివరావు, మిరియాల శ్రీను, చుండూరి గోవిందా చారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆదాని విద్యుత్ మీటర్లు వద్దు, విద్యుత్ ఛార్జీలు తగ్గింపు ముద్దు అంటూ పెదకూరపాడులో శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే ప్రజలకు కుటుంబం పోషణ భారంగా మారిందని తెలిపారు. ట్రూ ఆఫ్ చార్జీలు, ఇతర చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదీన విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద, గ్రామ సచివాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలునుని నిచ్చారు. కార్యక్రమంలో షేక్ సైదా, నజీరు, వలీ, సాధిక్, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అదా నీ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని ఈనెల 5న అన్ని సచివాలయాల వద్ద జరిగే ధర్నాలలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు డి. విమల పిలుపునిచ్చారు.శనివారం సత్తెనపల్లి పట్టణం 21 వ వార్డులో స్మార్ట్ మెటల్ పెట్టవద్దని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సంతకాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విమల మాట్లాడుతూ అదాని కంపెనీ సిబ్బంది స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఏ బజారులో ఏ ఇంటికి వచ్చినా ఆ బజార్లోని ప్రజలంతా ఐక్యంగా అడ్డుకొని వ్యతిరేకించాలని అన్నారు. కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని ఒక్కో స్మార్ట్ మీటర్ కు రూ.17వేల మొత్తాన్ని 93 నెలల్లోమన వద్ద వసూలు చేస్తారని ఆమె తెలిపారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతాయని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, పాత మీటర్లనే కొనసాగించాలని జరిగే ఉద్యమాల్లో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభ్యులు సుధా,పులిపాటి శివపార్వతి, అవ్వారు ప్రసాద్‌రావు, దామర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కాజలో మాట్లాడుతున్న ఐక్యవేదిక జిల్లా నాయకులు ఈమని అప్పారావు, మంగళగిరిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు, తుళ్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

విద్యుత్ కార్యాలయాల 5న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఐక్య ప్రజా వేదిక జిల్లా నాయకులు ఈమని అప్పారావు కోరారు. విద్యుత్ భారాలు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఐక్య ప్రజా వేదిక ఆధ్వర్యంలో కాజా గ్రామంలో శనివారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సంతకాలు సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఐక్య ప్రజా వేదిక జిల్లా నాయకులు ఈమని అప్పారావు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజానీకం భారీ స్థాయిలో విద్యుత్ భారాలను మోస్తున్నారు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి నేతలు ప్రతిపక్షంలో ఉండగా నాటి వైసిపి ప్రభుత్వం మోపిన విద్యుత్ భారాలను వ్యతిరేకించారు. వ్యవసాయ మోటర్లకు ఆదానీ స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేయగా నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా కాలంలో విద్యుత్ చార్జీలు తగ్గకపోగా మరింతగా 15,485 కోట్ల రూపాయల వేసింది ఇది కాక ఆగస్టు నుండి మరో 12,771 కోట్ల రూపాయల మరింత భారాలు పెరగనున్నాయని, దీనికి తోడు అదానీ స్మార్ట్ మీటర్లను ప్రభుత్వ ఆఫీసులకు, వ్యాపార సంస్థలకు బిగించారని ప్రస్తుతం అమృత్ సిటీల పేరుతో ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు అదానీ కంపెనీ మనుషులు వస్తున్నారని, పాత మీటర్లను తొలగించి స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని దీన్ని కూడా వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రజానీకానికి ఉరితాళ్ళుగా మారనున్న అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపుకు - విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు, పౌర సంఘాల ఆధ్వర్యంలో 5న విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలలో ప్రజలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వుద్దంటి దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.కోటేశ్వరి, శివయ్య రైతు సంఘం నాయకులు, ప్రసాద్ రెడ్డి మహిళా సంఘం నాయకురాలు సింహాద్రి సుమ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు గ్రామంలో..

మండలంలోని ఆత్మకూరు గ్రామంలో విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల నాయకులు శనివారం ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యుత్తు భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలంటే పిలుపునిచ్చిన లోకేష్ నేడు ఆ మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐక్య ప్రజా వేదిక నాయకులు జాలాది జాన్ బాబు, గడ్డం అజయ్ కుమార్, కాబోతు ఈశ్వరరావు, చింతలచెరువు జాను, పంతగాని మరియదాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించవద్దంటూ మంగళగిరిలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆంజనేయ కాలనీలో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం వలన వినియోగదారులపై అదనంగా భారం పెరిగే అవకాశం ఉందన్నారు. స్మార్ట్ మీటర్ బిగిస్తే సెల్ ఫోన్ లాగా ముందుగానే రీఛార్జ్ చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈనెల 5వ తేదీన విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఒక ఇంటిలో నివాసం ఉంటున్న వారికి గత మూడు నెలలుగా అదనంగా బిల్లు వస్తున్నాయని వాపోయారు. గతంలో 600 రూపాయలు వస్తే, గత నెల 1300 రూపాయలు బిల్లు వచ్చిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.రామారావు, కె.వెంకటేశ్వరావు, టి.హేమసుందర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రజలకు పెను భారంగా మారే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఆగస్టు 5, 6, 7 తేదీలలో విద్యుత్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరిగే నిరసనలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి కోరారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల పేరుతో అవినీతిపరుడు గౌతమ్ ఆదానికి విద్యుత్తును అప్పగించే ప్రయత్నాలను వ్యతిరేకించాలన్నారు. అదానీ స్మార్ట్ మీటర్లతో విద్యుత్ చార్జీల బాదుడే బాదుడని హెచ్చరించారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఆందోళనలకు సిద్ధం కావాలని రవి కోరారు. ఆదానీ స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని, ట్రూ అప్ చార్జీలను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ నాయకులు పేరం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకించాలి

కార్మికులపై విద్యుత్ భారాలు మోపే అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సిఐటియు రాజధాని

డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు పిలుపునిచ్చారు. శనివారం అసెంబ్లీ, సచివాలయ, పారిశుద్ధ్య కార్మికుల విస్తృత స్థాయి సమావేశం మల్కాపురంలో జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి భాగ్యరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో బాదుడే బాదుడని, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించమని స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టమని చెప్పిన నేటి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పుడు మౌనంగా ఉండడం సబబు కాదని అన్నారు. ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ఐటీ శాఖ మంత్రి నాడు చెప్పినట్టు అడ్డుకోమని భాగ్యరాజు విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఇప్పటికే పని చేస్తున్న విద్యుత్ మీటర్లను తొలగించి ఆదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను బిగించడానికి ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సిపిఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి పిలుపునిచ్చారు. సొలస బస్టాండ్, సత్తెనపల్లి రోడ్ సెంటర్, యూనియన్ బ్యాంక్ సెంటర్లలో, కరపత్రాలు పంపిణీ చేశారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లతో ప్రజలపై పెనుభారాలు పడతాయని, విద్యుత్ కంపెనీ అధాని వంటి బడా కంపెనీల చేతుల్లోకి పోతుందన్నారు. ముందు కార్యాలయాలకు, తరువాత వ్యాపార సంస్థలకు మీటర్లు బిగించారని ప్రస్తుతం ఇళ్లకు బిగిస్తున్నారని, వ్యవసాయ విద్యుత్తుకు మంగళం పాడతారని విమర్శించారు. కనుక స్మార్ట్ మీటర్లకు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 5వ తేదీన జరిగే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో జి..వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్ల వలన జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజా ఐక్యవేదిక ముద్రించిన కరపత్రాలను సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఉండవల్లి సెంటర్లోని భవన నిర్మాణ కార్మికుల అడ్డాలలో, పుష్కర్ కాలనీలో కరపత్ర లుపంపిణీ చేస్తూ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బూరగా వెంకటేశ్వర్లు, సిఐటియు పట్టణ కార్యదర్శివేముల దుర్గారావు మాట్లాడుతూ గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టమని చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం నేడు అదే మీటర్లను బిగించడం ద్వారా ప్రజలపై భారాలకు తెర లే పిందని విమర్శించారు. ఈనెల 5వ తేదీన నులకపేట సెంటర్లోని కరెంటు ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కె.బాబురావు, కె.మేరీ, ఆంజనేయులు, సోమేశ్వరి, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

విద్యుత్ భారలు తగ్గిస్తామని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శివలూరు, దావులూరు గ్రామాల్లో మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు.. విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని కోరుతూ సంతకాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత మీటర్‌ని కొనసాగించాలని, పాత రీడింగ్ పద్ధతిని అమలు చేయాలని, ఇండ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, షాపులు పెట్టిన మీటర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి శివారెడ్డి, జొన్నల ప్రకాష్‌రెడ్డి, కొల్లి వెంకటరెడ్డి, బొతు శంకర్ రెడ్డి, అవుతు మోహన్ రెడ్డి, జిలుగు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు మంచికలపూడి, కెఆర్ కొండూరు, పెనుమూలి గ్రామాలలో

కరపత్రాలు పంచి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి వై.భ్రహ్మేశ్వరరావు మాట్లాడారు ఇప్పటికే ప్రజలపై విద్యుత్ భారాలు ఎక్కువైపోయాయని సర్దుబాటు చార్జీల పేరుతో ట్రూ అప్ చార్జీలు పేరుతో అదనపు భారాలు వేశారని, మరింత విద్యుత్ భారాలు ప్రజలపై మోపటం కోసం స్మార్ట్ మీటర్లు బిగుస్తున్నారని, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు పౌర సంఘాల ఆధ్వర్యంలో 6వ తేదీన దుగ్గిరాల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వై.పోతురాజు, వై.బ్రహ్మయ్య, వై.కృష్ణ, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఫిరంగిపురం, తాడేపల్లి, కొల్లిపర మండలంలోని పలు గ్రామాల్లో స్మార్ట్ మీటర్ల వల్ల ప్రమాదాలను వివరిస్తున్న సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు

సిపిఎం అభిమాని శంకర్రావు మృతి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలోని రత్నాల చెరువుకు చెందిన సిపిఎం సానుభూతి పరుడు తెంపల్లి శంకర్రావు (63) శనివారం మృతి చెందారు. భార్య, ముగ్గురు కుమార్తెలో ఉన్నారు. శంకర్రావు సిపిఎం సానుభూతి పరుడుగా ఉంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. శంకరరావు భౌతిక కాయంపై సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పి.బాలకృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.కమలాకర్, సిపిఎం పట్టణ నాయకులు ఎం.చలపతిరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న గాదె సుబ్బారెడ్డి తదితరులు

10న చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - తాడేపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ నెల 10వ తేదీ బాలోత్సవం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిసున్నట్లు విజ్ఞాన కేంద్రాల బాధ్యలు తెలిపారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని వివిధ పాఠశాలల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంటిఎంసి బాధ్యులు గాదె సుబ్బారెడ్డి, ఎం.మనోహర్‌రెడ్డి, బిట్రా రామారావు మాట్లాడుతూ 3, 4, 5 తరగతులు విద్యార్థినీవిద్యార్థులు సబ్ జూనియర్, 6, 7 తరగతులు జూనియర్, 8, 9, 10 తరగతుల విద్యార్థులు సీనియర్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈనెల 10వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు అమరావతి ఐకాన్‌లో ఈ పోటీలు జరుగుతాయని వివరించారు. పాల్గొనదలచిన వారు ఈనెల ఏడో తేదీలోపు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. వివరాలకు (ఆర్. నాగరాజు, 94900 99559) సంప్రదించాలని కోరారు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు సర్టిఫికెట్లు అందజేస్తామని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇస్తామని చెప్పారు. పోటీ జరిగే కేంద్రంలో" డ్రాయింగ్ షీటు మాత్రమే ఇస్తామని, మిగలిన మెటీరియల్ మొత్తం చిత్రకారులే తెచ్చుకోవాలని సూచించారు. అన్ని పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థిలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - గుంటూరు

సదరన్ ప్రైవేట్ లెక్చరర్ టీచర్ ఆర్గనైజేషన్ (ఎస్.పి.ఎల్.టి.ఓ), కె.వి.ఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకఅష్ణన్ జాతీయ ప్రతిభ పురస్కారాల కోసం అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కె.వి.ఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులకు ఆగస్టు 31న, మధ్యాహ్నం 2గంటలకు గుంటూరులోని మార్కెట్ సెంటర్‌లోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇతర వివరాల కోసం 99449929674, 7989088274 నంబర్లలో సంప్రదించాలన్నారు.

విద్యుత్ తయారీ గురించి తెలుసుకుంటున్న విద్యార్థులు

ఎన్ఇసి విద్యార్థుల విజ్ఞానయాత్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విజ్ఞాన యాత్రలో భాగంగా నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 3వ ఏడాది ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు జిల్లాలోని నాగార్జునసాగర్ రైట్ కెనాల్ పవర్ హౌస్ సందర్శించారని విభాగాధిపతి డాక్టర్ షేక్. మహమ్మద్ షరీఫ్ తెలిపారు. శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుండి వచ్చే నీటిని ఉపయోగించి హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్ నుంచి రెన్యూయాల్ ఎలక్ట్రిసిటీ వస్తుందని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ ఈ ప్లాంట్ పర్యావరణానికి హానిలేకుండా, నీళ్లని రిజర్వాయర్‌లో నిల్వ చేసి తద్వారా వివిధ యంత్రాలలోకి పంపుతూ విద్యుత్ తయారు చేస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, విజ్ఞాన విహారయాత్రల సమన్వయకర్త పిడివియస్‌కె కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఎం రెడ్డి కాలేజీలో ఎఐ రోల్‌పై సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రొఫెసర్ డాక్టర్ గౌరవ్ గుప్తాను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

మండలంలోని ఏఎం. రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శనివారం ఫ్రమ్ పిల్స్ టూ పిక్సల్స్ అండర్ స్టాండింగ్ ఏఐ రోల్ఇన్ మోడరన్ ఫార్మసీ అనే అంశంపై విశిష్ట సదస్సు నిర్వహించారు. ప్రముఖ అతిథిగా యూఏఈ లోని అజ్మాన్ యూని వర్సిటీ నుంచి రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ గౌరవ్ గుప్తా హాజరై ప్రసంగించారు. ఆధు నిక ఔషధశాస్త్రంలో ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ పాత్ర ఎంత ప్రాధాన్యత కలిగి ఉందో వివరిస్తూ, పరిశోధనలు, ఔషధ తయారీ, వ్యాధి నిర్ధారణ రంగాలలో ఏఐ వాడకాన్ని విశ్లేషిం చారు. పిల్లల నుండి పిక్సెల్స్ వరకు అనే అంశాన్ని నేటి శాస్త్రవేత్తలు ఎలా దృష్టిలో పెట్టుకుని ముందుకెళ్తున్నారో వివ రించారు. కాలేజ్ కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ అంశం ఎంత ప్రాధాన్య మైనదో, విద్యార్థులు ఇటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఆచరణలోకి తేవాలో వివరించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భర్గవ భూషణరావు పాల్గొన్నారు.

మేమే రప్పరప్ప చేస్తాం.. : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - దుర్గి

మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం మాస్ వార్నింగ్ ఇచ్చారు. దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమల్లో భాగంగా ఆయన ఈ వార్నింగ్ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడ సభలు పెట్టిన తమ కార్యకర్తలకు రప్ప రప్ప అని కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని అన్నారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు సంయమనం పాటించమని చెప్పడంతో మేము తగ్గి ఉంటున్నామని లేకపోతే మీకంటే ఎక్కువగా మేమే రప్ప రప్ప చేస్తామని హెచ్చరించారు. ఒక్కసారి తమ నాయకులు మాకు భరోసా ఇస్తే వైసీపీ నాయకులు ఎవరూ రాష్ట్రంలో తిరగలేరని అన్నారు. ఇప్ప టికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని తమ కార్యకర్త లతో జాగ్రత్తగా నడుచుకోవాలని లేకపోతే వారిని ఆపడం ఎవరివల్లా కాదని హెచ్చరించారు.

ఓటర్ల సంక్షిప్త సవరణపై పల్నాడు కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రత్యేక సంక్షిప్త సవరణ 2026 ప్రకారంలో భాగంగా పల్నాడు జిల్లాలోని పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, మార్పులు, చేర్పులపై జిల్లాలోని కలెక్టరేట్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.కె.మురళి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లాకు చెందిన ఆర్డీవోలు, ఏడు నియోజక వర్గాల ఎలక్ట్రోలర్స్ రిజిస్ట్రేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, తహశీల్దార్లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత నియోజకవర్గాలలో సంబంధిత ఎలక్ట్రికల్ రిజిస్ట్రేషన్, సహాయ ఎలక్ట్రికల్ రిజిస్ట్రేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. పల్నాడు జిల్లాలో గతంలో 1932 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఈసీఐ (రాష్ట్ర ఎన్నికల సంఘం) ఆదేశాల ప్రకారం ఒక్కో పోలింగ్ బూత్‌కు 1200 ఓటర్లు దాకా పోలింగ్ కేంద్రాలుగా విభజన చేసి కొత్తగా 184 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం వాటి సంఖ్య 2115 పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరుగుతోందని కలెక్టర్, ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏకా మురళి, ఆర్డీవోలు మధులత, రమా కాంతరెడ్డి, మురళీకృష్ణ, ఏడునియోజక వర్గాల ఎలక్ట్రోల్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్ట్రోల్ అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

గంజాయిని అరికట్టాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయనీ, యువత గంజాయిమత్తులో విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడుతున్నారని, రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పల్నాడు జిల్లా వైసిపి కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి గంజాయిని విక్రయాలను అరికట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని పలు ప్రభుత్వ వసతి గృహాలలో కనీస వసతులు కరువయ్యా యని, వసతి గృహాల నిర్వహణ దారుణంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు కనీస వసతులైన తాగునీరు, లైట్లు, ఫ్యాన్లను ఏర్పాటు చేయాలనీ, వసతి గృహాలు శుభ్ర పరిచేందుకు స్వీపర్లను నియమించాలని తెలిపారు. జిల్లాలో గంజాయి విక్రయాలు జోరుగా జరుగుతున్నాయనీ, యువకులు గంజాయి సేవించి ప్రభుత్వ వసతి గృహాలలో పిల్లల్ని కొట్టి వారి చేత పనులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కొద్ది రోజుల కిందట 10 నుంచి 15 మంది పిల్లలు గంజాయి సేవించి కారు అద్దెకు తీసుకొని, ఆ కారుతో సెయింట్ జోసెఫ్ స్కూల్ వద్ద గంజాయి మత్తులో కారును పిల్లలపై పోనివ్వడంతో ఇద్దరికి గాయాలయ్యాయనీ, ఒక పాపకు చేయి విరిగిందన్నారు. గంజాయి మత్తులో కారును ముందుకు, వెనక్కు నడుపుతూ బీభత్సం సష్టించారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు గుదిబండగా ఎఫ్ఆర్ఎస్ యాప్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడీలకు గుదిబండగా మారిన ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని, అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కన్నెగంటి హనుమంతు భవనంలో నిర్వహించిన అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ మహాసభకు షేక్ హాజర అధ్యక్షతన నిర్వహించారు. మల్లేశ్వరి మాట్లాడుతూ జూలకల్లు గ్రామంలో అంగన్వాడీ టీచర్ సుచిత కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేయడంతో మనస్థాపా నికి గురై ఉద్యోగానికి రాజీనామా చేసిందన్నారు. షేక్ ఆసియా బేగం కుటుంబంపై ఆ ఊరు నాయకులు వెళ్లి వారి భర్తను బెదిరిస్తున్నారని, నువ్వు రాజీ నామా చేయకపోతే మీ భర్త సంగతి చూస్తామని బెదిరిస్తు న్నారని, పోలీస్ స్టేషన్లో తప్పుడు కేసు పెట్టి వేధిస్తున్నారని, ఇలాంటి రాజకీయ ఒత్తిళ్లకు అంగన్వాడీ యూనియన్ భయ పడదని అన్నారు. అంగన్వాడీలపై రాజకీయ వేదింపు ఆపకపోతే త్వరలోనే దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మెకాలపు డిమాండ్లను అమలు చేయాలనీ, పనిచేయని ఫోన్లను తీసుకుని, 5జీ ట్యాబులు వెంటనే ఇవ్వాలని, పెండింగులో ఉన్న సెంటర్ అద్దెలు, కాన్వెంట్స్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆమె కోరారు. ఆగస్టు 4వ తేదీ అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో అంగన్వాడీలకు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం అంగన్వాడి ప్రాజెక్టు నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ హజ్రరా, డి.శాంతమని, ఉపాధ్యక్షురాలుగా షేక్ బుజ్జి, సహాయ కార్యదర్శిగా గడ్డం భారతి, కోశాధికారిగా శివరంజని, ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా టీ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

అంగన్వాడీ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వినుకొండ ప్రాజెక్ట్ మండల ఏనుగుపాలెం సెక్టర్‌లోని పరిధిలో ఏనుగుపాలెం గ్రామంలో సచివాలయం వద్ద అంగన్వాడి సెంటర్లో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ప్రతి అంగనవాడి సెంటర్‌లో నేటి నుండి ఏడో తారీఖు వరకు ఏడురోజులపాటు తల్లిపాల వారోత్సవాలు జరుపుతారని కార్యక్రమంలో భాగంగా గర్భవతులను ఆరు నెలలలోపు బాలింతలను ఆహ్వానించి వారికి తల్లిపాలపై అవగాహన కల్పించడం, తల్లిపాల ప్రాముఖ్యతను తెలియపరుస్తూ బిడ్డపుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలని బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు కేవలం తల్లి పాలే ఇవ్వాలని తల్లులకు వివరించారు. అంగన్వాడి సూపర్‌వైజర్ దేవి అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎం, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- రెంటచింతల

తల్లిపాలు బిడ్డకు రక్షణ పుట్టిన వెంటనే శిశువులను తల్లిపాలు అందిస్తే వారి ఆరోగ్యంగా ఉంటారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంసూపర్వైజర్ పి. లక్ష్మీప్రసన్న అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆంజనేయ స్వామి మాన్యంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి గంట లోపు తల్లిపాలు పట్టించాలని గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లు శివమ్మ ప్రసన్న శారద స్రవంతి అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

హైర్ బస్ డ్రైవర్ల ఆందోళన

డిఎం హామీతో విరమణ

ప్రజాశక్తి - మాచర్ల

ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగాల నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలంటూ హైర్ బస్ డ్రైవర్లు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఆందోళన నిర్వ హించారు. స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో 25 హైర్ బస్సులు నడుస్తున్నవి. అందులో 56 మంది దాకా డ్రైవర్లు పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల15నుండి చేపట్ట బోయే మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కొరకు ఎక్కువ మంది డ్రైవర్లు అవసరం అవుతుండడంతో డ్రైవర్ల నియామకాల కోసం మాచర్ల డిపో మేనేజర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నో ఏళ్లుగా ఆర్టీసీలోనే హైర్‌బస్ డ్రైవర్లుగా పనిచేస్తున్న తమకు అవకాశం కల్పించాలని డ్రైవర్లు శనివారం విధులకు గైర్హాజరై ఆందోళన చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామితో చర్చ అనంతరం ఆందోళన విరమించారు. నాయకులు బి.మహేష్, వి. వెంకట్రావు, హైర్‌బస్ డ్రైవర్ల సంఘం నాయకులు మురళీ కృష్ణ, నాగరాజు, మణిరెడ్డి, వెంకయ్య, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

రాయితీపై వరి విత్తనాలు

ప్రజాశక్తి-ఈపూరు

ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన బిపిటి-5204,కెఎన్ఎం-1638,ఎన్ఎల్ఆర్-34449 రకాల వరి విత్తనాలను మండలంలోని వివిధ రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని ఏవో రామినేని రామారావు శనివారం తెలిపారు. 25, 30కిలోల సంచులపై కిలోకు రూ.5లు రాయితీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వాటిలో బిపిటి-5204 రకం 25 కిలోలు పూర్తి ధర రూ.1075లు, కెఎన్ఎం-1638 రకం 25 కిలోల పూర్తి ధర రూ.1075 లు,ఎన్ఎల్ఆర్-34449 రకం 30కిలోల పూర్తి ధర రూ. 1260 లుగా ఉందన్నారు.బిపిటి-52 04 రకం విత్తనాలు ఈపూరు రైతు సేవ కేంద్రంలో పది క్వింటాళ్లు, కొండ్రముట్ల 25, కొచ్చర్ల 25, వనికుంట రెండున్నర క్వింటాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కెఎన్ఎమ్-1638 వరి విత్తనాలు ముప్పాళ్ళ రైతు సేవ కేంద్రంలో పన్నెండున్నర, 15 క్వింటాళ్లు, కొండ్రముట్ల 25, కొచ్చర్ల 50 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎన్ఎల్ ఆర్-34449 వరి విత్తనాలు ముప్పాళ్ళ రైతు సేవ కేంద్రంలో 15క్వింటాళ్లు, కొండ్రముట్ల 15 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. జేజిఎల్-384 రకం వరి విత్తనాలు అవసరం మేరకు 201 క్వింటాళ్లు ఇండెంట్ పెట్టినట్లు ఏవో తెలిపారు.

25 మినీ గోకులాలు మంజూరు

ప్రజాశక్తి - రెంటచింతల

రెండవ విడత మండలానికి 25 మినీ గోకులాలు మంజూరైనట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మేజర్ పంచాయతీ రెంటచింతలకు ఐదు మంజూరు కాగా మిగతా10 గ్రామాలకు రెండు చొప్పున మంజూరయ్యాయని పేర్కొ న్నారు. పూర్తి వివరాలకు ఎన్ఆర్ఈజీసీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

అశోక్‌బాబుపై పోలీసుల తీరు సరికాదు

ప్రజాశక్తి - కారంపూడి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు రైతుల కోసం దీక్ష చేస్తుంటే అయనపై పోలీసులు ప్రవర్తించిన తీరుదారుణమని పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ అన్నారు. శనివారం కారంపూడిలో అయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దళితుడైన అశోక్‌బాబుపై దాడిచేయడం శోచనీయమనీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. కారంపూడి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దారివేముల. కిరణ్, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కందుకూరి. సాగర్, ఎస్సి విభాగం నాయకులు పల్లపాటి. శ్యాంసన్, ఏరువా. కాశయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
ఆదివారం 3 ఆగస్టు 2025

ప్రాతూరు, గుండిమెడ గ్రామాలకు వీఆర్వోను నియమించండి

- కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- కౌలు రైతుసంఘం డిమాండ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కౌలును జీవనాధారంగా చేసుకొని వ్యవసాయం చేస్తున్న ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గుండిమెడ గ్రామాలలో కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కఅష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గుండిమెడ గ్రామాలలో నెల రోజుల నుండి రెవెన్యూ అధికారి ని నియమించకపోవడం వలన అటు గ్రామాలలో రెవెన్యూ సంబంధించి సమస్యలు పరిష్కరించుకునేందుకు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు అధికారులు లేకపోవడం వలన రెండు గ్రామాల ప్రజలు, కౌలు రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రాతూరు గుండిమెడ గ్రామాలకు రెవెన్యూ అధికారుల్ని నియమించాలని డిమాండ్ చేశారు. కౌలుకు వ్యవసాయం చేసే కవులు రైతులకు గుర్తింపు కార్డు లేనందున, బ్యాంకులలో రుణాలు ఇవ్వక, ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద మూడు రూపాయల నుండి పది రూపాయల వరకు వడ్డీలకు తీసుకొని వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టుకునే పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. వెంటనే తాడేపల్లి మండలంలో వ్యవసాయం చేసే కౌలు రైతులందరినీ గుర్తించి, గుర్తింపు కార్డులు ఇచ్చి, రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - చేబ్రోలు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శేకూరు క్రీడా ప్రాంగణంలో 200 మీటర్ల వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రధానోపాధ్యాయులు పి. విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. పాఠశాల, ఇక్కడ చదివే ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఉపయోగార్థం గ్రామ పెద్దలు దాతలుగా ముందుకు వచ్చి పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బీందం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం.గోపయ్య, గ్రామపెద్దలు సిహెచ్.శ్రీనివాస రావు, వెల్లంపల్లి సత్యనారాయణమూర్తి, జి.శివశంకర్ పాఠశాల పూర్వ విద్యార్థి ఫృధ్వీరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

నైరుతీరుతు పవనాల కారణంగా బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వ్యవసాయ భూముల్లో ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కెఎల్ యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్ సూచించారు. శనివారం ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల మరియు బీఏ, ఐఏఎస్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో పిడుగులు పడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. పిడుగులు పడే సమయంలో చెట్లు, స్తంభాల క్రింద, నీలల్లో నిలబడరాదు, విద్యుత్ వైర్లు తెగిపడే ప్రమాదం ఉందని, లోహంతో కూడిన వ్యవసాయ పరికరాలకు దూరంగా ఉండాలి, మొబైల్ ఫోన్లు ఉపయోగించవద్దని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, అధ్యాపకులు డాక్టర్ కిరణ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, వాలంటీర్లను వర్శిటీ ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

చర్మకార సేవా సంఘం అధ్యక్షుడుగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

దుగ్గిరాల మండల చర్మకార సేవా సంఘం అధ్యక్షునిగా మంచికలపూడి గ్రామానికి చెందిన మంచికలపూడి వెంకటేశ్వరరావు ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళగిరి బాప్టిస్ట్ పేటలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా చేతుల మీదగా వెంకటేశ్వరరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చర్మ కారులు, డప్పు కళాకారులకు రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలన్నారు. నూతనంగా చర్మ కారులు, డప్పు కళాకారులు పింఛన్లకు దరఖాస్తు చేసుకొనుటకు వెబ్ సైట్ ను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా చర్మకార సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దేపల్లి క్రిష్టాఫర్ పాల్గొన్నారు.

దిగుబడితో పాటు నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు అర్జీని ఇస్తున్న యాడ్ చైర్మన్ తదితరులు

దిగుబడితో పాటు నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమిషనర్ వి సునీత అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యాడ్లో శనివారం నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత విడుదల కార్యక్రమంలో ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడారు. నాణ్యత లేకుంటే గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉండదన్నారు. అధిక ఎరువులు పు రుగు మందులు వాడకం వలన దిగుమతి పెరుగుతుంది కానీ ఆరోగ్యకరమైన పంట లభించదు అన్నారు రైతుల కళ్ళలో ఆనందం చూడటమే తెలుగుదేశం పార్టీ ఆశ య మన్నారు. అన్నదాతలు సుఖంగా ఉంటేనే ఆ దేశం సుఖ సంతోషాలతో వెల్లు విరుస్తుందని కితాబులు ఇచ్చారు. అనంతరం యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ గతంలో శంకుస్థాపన చేసి నిలిపివేసిన కోల్డ్ స్టోరేజ్‌తో పాటు యార్డులో చేపట్టవలసిన అభివఅద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కమిషనర్ కు అర్జి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు ముమ్మిడి సత్య నారాయణ టిటిడి కమిటీ సభ్యులు తమ్మిశెట్టి జానకి దేవి ఎంపిపి షేక్ జబీన్ మంగళగిరి మార్కెటింగ్ యాడ్ చైర్మన్ జవాదీ కిరణ్ చంద్ తెలుగుదేశం పార్టీ గుంటూరు నియోజకవర్గం ఇంచార్జ్ పోతినేని శ్రీనివాసరావు బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్థానిక టిడిపి నాయకులు గూడూరు వెంకటరావు పాటిబండ్ల కఅష్ణ ప్రసాద్ వెనిగళ్ళ కఅష్ణ ప్రసాద్ కేశంనేని శ్రీ అనిత గద్దె శ్రీనివాస్ కాసరినేని జస్వంత్ దేవరపల్లి చంటి యార్డ్ సెక్రెటరీ జొన్నాదుల సుబ్బారావు మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విట్ యూనివర్సిటీ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

మాట్లాడుతున్న కోన శశిధర్

రాజధాని అమరావతిలోని విట్ యూనివర్సిటీ 8వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ కార్యదర్శి, (మానవ వనరుల అభివఅద్ధి శాఖ)కోన శశిధర్,గౌరవ అతిథిగా తిరునావుక్కరసు పళనియప్పన్ (గ్రూప్ హెడ్ - నెక్స్ట్ జెన్ టాలెంట్, విప్రో లిమిటెడ్, చెన్నై) హాజరయ్యారు. ఈ సందర్భంగా శశిధర్, తిరునావుక్కరసు పళనియప్పన్, విశ్వవిద్యాలయ ఛా న్సలర్ డాక్టర్ జి విశ్వనాథన్ విశ్వవిద్యాలయ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. అనంతరం శశిధర్ మాట్లాడుతూ, అకాడమిక్,రీసెర్చ్ రంగాలలో బహుమతులు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యం పెట్టుకొని ముందుకు సాగాలని అన్నారు. తిరునావుక్కరసు పళనియప్పన్ మాట్లాడుతూ,విఐటితో విప్రో కు ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని, విద్యార్థులు, ఉపాధ్యాయుల నైపుణ్యాభివఅద్ధికి విప్రో కట్టుబడి ఉందని అన్నారు.విప్రో ద్వారా అన్నివిధాలా విఐటి విశ్వవిద్యాలయానికి సహకారం అందిస్తామని చెప్పారు. విఐటి వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ జి విశ్వనాథన్ మాట్లాడుతూ,విఐటి విశ్వవిద్యాలయంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని తెలియజేశారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి.కోటారెడ్డి విశ్వవిద్యాలయ ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డిప్యూటీ డైరెక్టర్ (స్టూడెంట్ వెల్ఫేర్) డాక్టర్ ఖాదీర్ పాషా,విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోగుల పట్ల సేవాభావంతో మెలగాలి

ప్రజాశక్తి - కొల్లిపర

మాట్లాడుతున్న జిల్లా సమన్వయ ఆరోగ్యాధికారి డాక్టర్ రంగారావు

వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా సమన్వయ ఆరోగ్య అధికారి డాక్టర్ రంగారావు అన్నారు శనివారం మండల కేంద్రమైన కొలిపర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను రికార్డులను పరిశీలించారు వైద్యశాలలో డాక్టర్లు మరియు సిబ్బంది పనితీరు ఎలా ఉందని అవసరమైన మందులు ఇస్తున్నారా లేదా అని లేక బయట షాపుల్ని తెచ్చుకోమని రాస్తున్నారని రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో జనరల్ సర్జన్‌ను త్వరలో నియమిస్తామని తెలిపారు. వైద్యశాలకు వచ్చే రోగులకు ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని రోగులకు తెలపాలని సూచించారు. తక్కువగా నమోదు అవుతున్నాయని గుర్తించామన్నారు వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి కావున కానుపుల శాతం పెంచేలా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా ఆయన ముగ్గురు పేషెంట్లకు ఆపరేషన్ చేసినట్లు తెలిపారు అనంతరం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రావణి డాక్టర్ సుప్రియ డాక్టర్ గంగాధర్ డాక్టర్ అనూష వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

242వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన రావలసిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 242 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకుడు కె.స్టీవెన్, కమిటీ సభ్యులు, వై. సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన కార్మికుల సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. దీక్షలలో వడ్డే గంగాధర్, బి,సూర్యప్రకాశ రావు, కె.హగ్గయ్య, ఆదినారాయణ, ఎం.గురవయ్య కూర్చున్నారు, కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరావు, ఎం.ఆశీర్వాదం, వై.సుబ్బారావు, బి.అంకయ్య, వై.రమాదేవి, టి.దుర్గాభవాని, ఈ శరమ్మా, యు.కాసమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శిరోమణి

ఉండవల్లిలో తల్లిపాల వారోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రపంచ తల్లిపాలల వారోత్సవాల సందర్భంగా శనివారం పెనమాక సెక్టర్‌లోని ఉండవల్లి అంగన్వాడి సెంటర్ నెంబర్ 6లో తల్లిపాలల వారోత్సవ కార్యక్రమాన్ని అంగనవాడే సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ శిరోమణి, అంగనవాడి టీచర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సిహెచ్.శిరోమణి మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వటం వలన పసిబిడ్డలకు తల్లులు కూడా ఎంతో ఆరోగ్యకరమని చెప్పారు. పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ హెల్పర్ టి.శివనాగులు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

అమీత తుల్యమైన తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం ద్వారా వారిని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేయవచ్చునని అంగన్వాడి సూపర్వైజర్ కె.కృష్ణకుమారి అన్నారు. తాడికొండలోని ఉర్దూ స్కూల్ నందు గల అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలల వరకు బిడ్డకు తల్లి పాలను మాత్రమే అందించడం ద్వారా భవిష్యత్తు మొత్తం ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవిస్తాడని తెలిపారు. ఎదవ నెల నుండి అదనపు ఆహారం అందించాలన్నారు. అనంతరం బాలింతల ఇళ్ళకు వెళ్ళి తల్లిపాల విశిష్టతను గురించి తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎం.బి.సుబ్బాయమ్మ బాలింతలు పాల్గొన్నారు.

శరవేగంగా దర్గా అభివృద్ధిపనులు

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక బాజీ బాబా దర్గా అభివృద్ధి పనులకు శనివారం మొదలుపెట్టారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి మహమ్మద్ అలీ ఆకస్మికంగా సందర్శించి దర్గా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు పలు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు దర్గా కార్యనిర్వహణ అధికారి షేక్ ఖాజా మస్తాన్ తెలిపారు. శిధిలావస్థలో ఉన్న నిర్మాణాలను వేస్తారని తెలిపారు.

మలి విడత భూ సమీకరణపై స్తబ్దత

రాజధాని అవసరాల నిమిత్తం మరో సారి భూ సమీకరణ చేయడంపై స్తబ్దత నెలకొంది. దీంతో జిల్లాలో గత కొంతకాలంగా భూముల లావాదేవీలు మందగించాయి. అలాగే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలో వస్తే రాజధాని ప్రాంతాల్లో భూముల క్రయవిక్రయాలు పెరుగుతాయని ఆశించిన రియల్టర్లకు తీవ్ర నిరాశ ఎదురైంది. గత కొన్ని నెలలుగా జిల్లాలో క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా స్తంభించింది. గుంటూరులో అపార్ట్మెంట్ లలో ప్లాట్ల విక్రయాలు తప్ప మిగతా ప్రాంతాల్లో ఎటువంటి క్రయవిక్రయాలు జరగటం లేదు. ప్రధానంగా రాజధాని ప్రాంతంలో ధరలు భారీగా పెరగటం వల్ల లావాదేవీలు మందగించాయి. ఆ తర్వాత ప్రభుత్వం మలివిడత భూసమీకరణకు ఆదేశాలు జారీ చేయడంతో క్రయ విక్రయాలు పూర్తిగా స్తంభించాయి. గత ఆరు నెలలుగా జిల్లాలో ఆర్థిక లావాదేవీలు మందగించాయి. దీంతో వ్యాపారులు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఆశలతో భూములు కొనుగోలు చేసి తిరిగి విక్రయించు కోవాలన్న ఆలోచనలో ఉన్నవారు చాలామంది నష్టపోయారు. అంతేకాకుండా మలి విడత భూ సమీకరణపై ఇప్పటికీ అస్పష్టత కొనసాగుతోంది. మలి

7 వీక్షణం

విడతలో 44,000 ఎకరాలు సమీకరణ ద్వారా తీసుకుంటామని చెబుతూ వచ్చిన ప్రభుత్వం తర్వాత కేవలం ఏడు గ్రామాల్లో 24,000 ఎకరాలను సమీకరణలో తీసుకుంటామని సంకేతాలు ఇచ్చింది. అయితే ఈ ఏడు గ్రామాల్లో కొన్ని గ్రామాల వారు రెండో విడత సమీకరణకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా తుళ్లూరు మండలంలోని పెదపరిమి, వడ్డమాను గ్రామాల్లోని రైతులు భూ సమీకరణ పై అయిష్టత వ్యక్తం చేశారు. సమీకరణలో ఇవ్వకపోతే భూ సేకరణకు వెళదామని ప్రభుత్వ సంకేతాలు ఇచ్చినా రైతులు స్పందించలేదు. 2015 లో రాజధాని లో 29 గ్రామాల్లో దాదా 30000 మంది నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల భూములకు ఇప్పటివరకు రిటర్న బుల్ ప్లాట్లు ఇవ్వకపోవడంతో రైతుల్లో ప్రభుత్వంపై విశ్వాసం తగ్గింది. మొదటి విడత సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు తిరిగి ప్లాట్లు ఇచ్చేందుకు పదేళ్లు అయినా ఇంతవరకు ఈ ప్రక్రియ పూర్తి కాలేదని ఇప్పుడు తాము భూములు ఇస్తే తమకు రిటన్బుల్ ప్లాట్లు ఎప్పటికి వస్తాయని పని విడత భూ సమీకరణ గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో రాజధాని ఏర్పడిన నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో గత పది సంవత్సరాల్లో భూముల ధరలు గణనీయంగా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో పాత ప్యాకేజీ తో తమకు ఏమాత్రం ఉపయోగం ఉండదని రైతులు చెప్తున్నారు. అందువల్లనే ఎక్కువ మంది రైతులు సమీకరణకు సుముఖత చూపటం లేదు. తామే ఎకరం భూమి అమ్ముకుంటే ఎక్కువ సొమ్ము వస్తుందని ప్రభుత్వానికి భూములు ఇచ్చి ఏళ్ల తరబడి నిరీక్షించి నష్టపోవడం కన్నా సమీకరణకు దూరంగా ఉండటమే మేలని పలువురు రైతులు తెలిపారు. ఒకవైపు రెండో విడత సమీకరణ పై గందరగోళం నెలకొనడం, మరోవైపు ఏ ప్రాంతంలో ఎప్పుడు సమీకరణ, సేకరణ చేస్తారో తెలియని పరిస్థితుల్లో క్రయవిక్రయాలు కూడా జరగటం లేదు. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న తాడికొండ మండలాన్ని ప్రస్తుతానికి సమీకరణ నుంచి మినహాయిం చినట్లు సమాచారం. రైల్వే లైన్ ఏర్పాటు ఏర్పాటు చేసినప్పుడు అవసరమైన భూమిని భూ సేకరణ ద్వారా తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించారు. ప్రస్తుతానికి తుళ్లూరు మండలంలోని మూడు గ్రామాలు, అమరావతి మండలంలోని 4 గ్రామాలలో మొత్తంగా 24000 ఎకరాలు సమీకరణకు ప్రభుత్వం మార్పులు చేసినట్టుగా ప్రచారం జరుగుతోంది.

(ఏ.వి.డి.శర్మ)

డిగ్రీ పట్టాలు ప్రదానం చేస్తున్న వి.వి.సుబ్బారావు, తదితరులు

ఘనంగా కళ్లం కాలేజి స్నాతకోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

కళ్లం హరనాధరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి శనివారం స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. బి.టెక్ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్టియు, కాకినాడ విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గని 2025వ విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన 600 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాను ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని కాలేజి చైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి హోదా పొందిన తర్వాత కళ్ళం ఇంజినీరింగ్ కళాశాల నుండి డిగ్రీ పట్టా పొందిన విద్యార్థులకు అభినంద నలు తెలిపారు. స్థాపించిన 11 ఏళ్లలో ఎన్‌బిఎ, నాక్-ఏ గ్రేడు గుర్తింపు, స్వయం ప్రతపత్తిని సాధించడంతో పాటు 2025లో డిగ్రీ పట్టా ప్రదానోత్సవ స్నాతకోత్సవం జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మొవ్వా ఉమాశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.యస్.బి.రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్ షణ్ముఖరావు, స్నాతకోత్సవ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ సన్నీడియోల్, కళాశాల ఏఒ కళ్లం నవ్య, ఉపాధి కల్పన అధికారి డాక్టర్ పి.ఎల్. మాధవ రావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్యూస్ అందజేస్తున్న కళాశాల సెక్రటరీ, ప్రిన్సిపాల్

కిట్స్‌లో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం, నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 155 మంది కిట్స్ విద్యార్థులు రక్తదానం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు తెలిపారు. కళాశాల స్థాపించినప్పటి నుంచి కిట్స్ విద్యార్థులు రక్తదానం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారని, ప్రాణాన్ని కాపాడే శక్తి రక్తానికి మాత్రమే ఉంటుంది, యువత ఎల్లప్పుడూ రక్తదానం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. కళాశాల సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న ఎందరో ఆపన్నులకు ప్రాణదానం చేసినవారవు తారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు మాట్లాడుతూ రక్తదానం వల్ల ఏవిధమైన అనర్థాలు ఉండవని, ప్రతి విద్యార్థి రక్తదానం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొనారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఫ్లోర్ బాల్ అండర్-14, అండర్-19 బాల బాలికల పోటీలను ఈనెల 3 తేదిన నరసరావుపేటలోని కే-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహి స్తున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ జి. బర్నబాస్ శనివారం తెలిపారు. రాష్ట్ర లోని 16 జిల్లాల నుంచి మొత్తం 250 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, అందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రతిభ కనపరచిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారని తెలిపారు. సెప్టెంబర్ నెల 4, 5, 6, 7 తేదీలలో బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, స్కూల్ ఫిసికల్ డైరెక్టర్ ఎం. కిషోర్ బాబు పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే చికిత్స సులభం

ప్రజాశక్తి - గుంటూరు

ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని హిందూ ఫార్మసీ కాలేజి వైస్‌ఛైర్మన్, ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజి పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్.రామకృష్ణ తెలిపారు. స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ ఎన్ఎస్ఎస్, ఫార్మసీ ప్రాక్టీసు విభాగం సంయుక్తంగా ఊపిరితిత్తుల నివారణ, చికిత్సపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ధూమపానం, హుక్కా, గంజాయి, వాతావరణ కాలుష్యం, ఆధునిక జీవన శైలి, జన్యు పరమైన కారణాలని తెలిపారు. ఊపిరితిత్తుల కాన్సర్‌కు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా విధానం, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి

డాక్టర్ రామకృష్ణను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

విద్యార్థులకు పవర్ పాయింట్ ద్వారా తెలియజేశారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగ భూషణం, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు.

ఆదిత్య హాస్పిటల్‌లో క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స విజయవంతం

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - గుంటూరు

పుట్టుకతో వచ్చిన గుండె జబ్బుతో తీవ్రంగా బాధపడుతున్న 37 ఏళ్ల రుద్రపాటి వాణికి గుంటూరు, కొత్తపేటలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో క్లిష్టతరమైన అరుదైన ఆపరేషన్ విజయవంతంగా చేశామనిడాక్టర్ యోగి చాగంటి తెలిపారు. రూ.5 లక్షల విలువైన ఆపరేషన్‌ను ఆరోగ్యశ్రీ ద్వారా చేశామన్నారు. పెదకాకాని మండలం తంగేళ్లమూడికి చెందిన వాణికి నాలుగు గదులు లేకుండా ఒకే గదిగా గుండె తయారి అయ్యిందని, ఈ ప్రక్రియ ప్రాణాంతకమైనదని పేర్కొన్నారు. ఇలాగే గుండె పనిచేస్తే ఎడమవైపు ఉన్న మంచి రక్తం, కుడివైపు ఉన్న చెడు రక్తంతో కలిసి ఊపిరితిత్తులకు ఎక్కువ మోతాదులో వెళుతుండడంతో శరీరానికి రక్తం సరఫరా తక్కువగా జరిగి పేషెంట్‌కు ఆయాసం, అలసట వస్తుందన్నారు. జూన్ 6న పేషెంట్ జాయిన్ అయ్యారని, నెలరోజులు వైద్య పరీక్షల తర్వాత ఆపరేషన్‌ను నిర్వహించా మన్నారు. సర్జరీ జరిగిన ఐదురోజుల తర్వాత డిశ్చార్జ్ చేశామన్నారు. ఈ ఆపరేషన్ చేసిన వైద్య బఅందంలో డాక్టర్ రామరాజు, అనస్తీషియా డాక్టర్ శిరీష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ నిఖిల్‌ప్రవీణ్, క్రిటికల్ కేర్ డాక్టర్ మాధవి, పల్మనాలజిస్ట్ డాక్టర్ కాశీరాం ఉన్నారు.

వెయ్యి బంగారు కుటుంబాల దత్తత తీసుకున్న లలితా హాస్పిటల్

ప్రజాశక్తి - గుంటూరు

డాక్టర్ రాఘవశర్మను అభినందిస్తున్న ఎమ్మెల్యే నసీర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మార్గదర్శి-బంగారు కుటుంబం, పి4 -జీరో పావర్టీ' కార్యక్రమంలో భాగంగా లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పి.వి.రాఘవశర్మ 1000 బంగారు కుటుంబాల బాధ్యత తీసుకొని మార్గదర్శకులు అయిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్ తెలియజేస్తూ డాక్టర్ రాఘవ శర్మను అభినందించారు. డాక్టర్ రాఘవశర్మను ఆదర్శంగా తీసుకుని మరికొంత మంది బంగారు కుటుంబాలను ఆదరించడానికి ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాఘవశర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దూరదృష్టికి నిదర్శనమని, దీని ద్వారా సమాజానికి మంచి జరుగుతుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా అర్హులైన వారికి ప్రథమ చికిత్సలో, యువ వాలెంటీర్లకు సిపిఆర్ చేయటంలో శిక్షణ అందించటం, సాంకేతిక, ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పిస్తూ కెరీర్ గైడెన్స్, టీచింగ్, న్యూట్రీషనల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, మదర్ అండ్ చైల్డ్ కేర్ అండ్ వాక్సినేషన్, జబ్బుల బారిన పడకుండా ముందు జాగ్రతలు, తీసుకునే ఆహారం, మందుల ద్వారా బీపీ, షుగర్ వ్యాధుల నియంత్రణ, పెద్దవారికి, పిల్లలకు రెగ్యులర్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు, యోగా, వ్యాయామం పట్ల ఆవగాహన, అత్యవసర సమయాలలో ఉచిత ఆంబ్యులెన్స్ సదుపాయం కల్పిస్తూ, 24గంటలూ టెలిఫోన్, వాట్సప్ ద్వారా సహాయ సహకారం కోసం అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో గుంటూరు నగర అడిషనల్ కమిషనర్ చల్లా ఓబులేసు పాల్గొన్నారు.

రవి టేస్టీ ఫుడ్స్ వద్ద కమిషనర్

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న హోటల్ సీజ్

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక గుజ్జనగుండ్లలోని రవీ టేస్టీఫుడ్స్‌ను నగరపాలక సంస్థ అధికారులు శనివారం సీజ్ చేశారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పార్కింగ్ లేకుండా ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించే హెూటల్స్, రెస్టారెంట్లు, టీ, టిఫిన్ స్టాల్స్‌పై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం శ్రీకృష్ణదేవరాయ నగర్, భాగ్యనగర్, తుఫాన్ నగర్, పెద్ద పలకలూరు ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్యం, ఖాళీ స్థలాల్లో బోర్డులు, ఇంటి పన్నుల అంశాలపై అధికారులకు తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. గుజ్జనగుండ్ల సెంటర్‌లో రోడ్డును పార్కింగ్ కోసం వినియోగిస్తున్న రవి క్రేజీ ఫుడ్స్‌ని సీజ్ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. రవి క్రేజీ ఫుడ్స్ నిర్వహకులకు గతంలోనే పలుమార్లు ట్రాఫిక్ సమస్య లేకుండా హోటల్‌కి వచ్చే వారి వాహనాలకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించామని, అయినప్పటికీ పట్టించుకో లేద న్నారు. ట్రాఫిక్ సమస్యల వలన ప్రజల రాకపోకలకు ఇబ్బం దులు కలిగించే సదరు హెూటల్‌ని తక్షణం సీజ్ చేయాలని ఆదేశించటంతో అధికారులు సీజ్ చేశారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

5న మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్(డిసిసిపి) డిప్లొమా కోర్సు, అలాగే అపారల్ డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఆగస్టు 5న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సులలో చేరదలచిన వారు 4వ తేదీలోగా కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కావున పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను దరఖాస్తులను కళాశాలలో అందించాలని, పూర్తి వివరాల కోసం విభాగాధిపతి డాక్టర్ శంకర్ (98496 47487), అధ్యాపకులు పద్మావతి (80193 96933)ని సంప్రదించాలన్నారు. అలాగే నూటికి నూరుశాతం ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులలో అపారల్ డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు ఒకటని చెప్పారు. అదనపు వివరాల కోసం ఆర్.లోకేష్ (9440013242), జి.సుచిత్ర (99495 63311), వి.పి.జ్యోతి (80749 83501) నంబర్‌లో సంప్రదించాలన్నారు.